

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 23 జూలై 2024 11పేజీలు


# మా గోడు వినండి... ఆదుకోండి...

## - ప్రజావాణిలో పలువురి విన్నపం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రంజిత్.. సూర్య ఫోటో గ్రాఫర్



అత్తింటివారి నుండి తనను... పిల్లలను కాపాడలని చిగురుమామిడి మండలం కొండాపూర్ చెందిన సొమ్య ప్రజావాణిలో కలెక్టర్‌ను వేడుకుంది..

సదరన్ సర్టిఫికెట్ ఉన్న పించన్ రావడం లేదని... సయ్యద్ ఇస్మాయిల్ తన కూతురు సయ్యద్ ఇక్రను తీసుకొని ప్రజావాణిలో పింఛన్ కొరకై వినతి పత్రం అందజేశారు.





గంగాధర మండలం అచ్చంపల్లికి గ్రామానికి చెందిన రాజు పింఛన్ కొరకై ప్రజావాణిలో అప్లికేషన్ ఇచ్చాడు. గత ఏడు సంవత్సరాల నుండి ప్రజావాణిలో అప్లై చేస్తూనే వస్తున్నానని.. ఈ ప్రభుత్వం లోనైనా పింఛన్ రావాలని కోరుతున్నాడు.

## టాస్క్ భవనం ఆధునీకరణ పనులు

# త్వరగా పూర్తి చేయాలి

### టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

టాస్క్ భవనం ఆధునీకరణ కు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను సూచించారు. సోమవారం పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టాస్క్ భవనంలో పూర్తి చేసిన ఫ్లోరింగ్, మెట్లకు వుడెన్ టైల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తర్వాత మంత్రి సమయం తీసుకుని టాస్క్ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని, దీనికీ వీలుగా పెండింగ్ పనులను 5 రోజుల లోగా పూర్తి చేయాలని (మిగతా 2లో)



# కొత్త కలెక్టరేట్‌ను సెప్టెంబర్ 15 వరకు సిద్ధం చేయండి

- నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- నూతన కలెక్టరేట్ పనుల పరిశీలన

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి




## సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు







# రైతులు ఆందోళన చెందవద్దు

## - అర్హులందరికీ రైతు రుణమాఫీ వర్తిస్తుంది
## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ అర్హులైన ప్రతి రైతుకు అందుతుందని, రైతులు ఎవరు అపోహలను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ పై రైతులకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కారణాలవల్ల జిల్లా వ్యాప్తంగా కొద్ది మంది రైతులకు రుణమాఫీ వర్తించడం ఆలస్యం (మిగతా 2లో)


## సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు





సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



గీకురు రవీందర్

చిగురుమామడి జడ్పీటీసీ ఫ్లోర్ లీడర్



సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



వంగర మల్లేశం

కొండాపూర్ మాజీ సర్పంచ్

చిగురుమామడి మండల మాజీ అధ్యక్షుడు

# కొత్త కలెక్టరేట్ ను సెప్టెంబర్ 15 వరకు సిద్ధం చేయండి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి సెప్టెంబర్ 15 వరకు ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పనులన్నీ ఎప్పటికప్పుడు వేగవంతం చేయాలని సూచించారు. పనులపై నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం కరీంనగర్ లోని నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ లో నిర్మాణ పనులను క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. నిర్మాణ పనులకు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లోరింగ్, వాష్రూమ్స్ కిటికీలు, తలుపుల ఏర్పాటుకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వాష్ రూమ్స్ , విద్యుత్తు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అలాగే కొత్త కలెక్టర్ ఛాంబర్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, ఇందులో రాజు పడవద్దు అని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. ఈ మేరకు నిర్మాణ పనులకు సంబంధించిన నిధుల మంజూరుకు తన కృషి చేస్తానని, పెండింగ్లో ఉన్న బిల్లులు ఇప్పించే ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు రెండు గంటల పాటు పనులన్నీ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ సాంబశివరావు, కాంట్రాక్టర్ మధుసూదన్ రాజు, ఆర్ అండ్ బి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

(మొదటి పేజి తరువాయి)

అవుతుందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 39 వేల 523 మంది రైతులకు 207 కోట్ల 99 లక్షల రూపాయల రుణమాఫీ వర్తింప చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రంలో సంప్రదిస్తే సంబంధిత అధికారులు రుణమాఫీపై చర్యలు తీసుకొని రైతులకు సమస్యల పరిష్కారం చూపిస్తారని అన్నారు. లక్ష రూపాయల పైబడి ఉన్నవారికి, ఆధార్ కార్డులలో పేర్లలోని అక్షరాల దోషాలు, కుటుంబ ంలోని సభ్యుల వివరాలు సరిపోల్చడంలో తేడాలు, పాసుబుక్కు లేకపోవడం లాంటి పలు కారణాలతో రైతులకు కొద్దిగా ఇబ్బందులు ఏర్పడిన విషయం వాస్తవమేనని వాటిని అతి త్వరలో పరిష్కరించి అందరికీ రైతు రుణమాఫీ వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని వాణి మాట్లాడుతూ రైతు రుణమాఫీ పారదర్శకంగా జరుగుతుందని రైతులు ఎటువంటి అపోహలకు లోను కాకుండా రైతు రుణమాఫీని అందించేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఆగస్టు 5 నాటికి కొత్త పాస్బుక్కులు వచ్చిన వారి రైతులకు సైతం రైతు భీమా అమలు చేస్తామని అన్నారు. ఇరిగేషన్ డ్రై క్రాప్స్ కి విత్తనాలు ఎరువులు నిలువలు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని అవసరమైన ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు.

## బిజెపి ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి పత్రం

**సూర్య ఎండపల్లి**



బీసీ సామాజిక వర్గాలు అభివృద్ధి ధ్యేయంగా బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ పై కాలయాపన చేయడాన్ని,భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని ప్రభుత్వం తక్షణమే బీసీ డిక్లరేషన్ అమలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు,అనంతరం బిజెపి ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, మండల అధ్యక్షులు రావు హనుమంతరావు, ఓబీసీ మోర్చ అమరగొండ దివాకర్, ప్రధాన కార్యదర్శి మేడిపెల్లి శ్రీను , బీజేపి మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్ గౌడ్, మంచికట్ల రవి, కార్యకర్తలు తిరుమల ప్రమోద్, పసుపునూటి అనిల్, మందపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్ట మరమ్మతులు చేపట్టాలని తాసిల్దార్ కు వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు కట్ట వర్షాలకు దెబ్బతిని,పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడినవని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కోఆప్షన్స్ సభ్యులు విప్పోజి మహేందర్ బాబు రాయికల్ తహసిల్దార్ ఎంఎ ఖయ్యుంకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంటనే స్పందించిన తహసిల్దార్ ఎంఎ ఖయ్యూం వెంటనే సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను పెద్ద చెరువు కట్టను పరిశీలించాలని ఆదేశించారు.తహసిల్దార్ ఆదేశాల మేరకు రాయికల్ ఆర్.ఐ.దేవదాసు పెద్ద చెరువు కట్టను సందర్శించి,వివరాలను తాహసిల్దార్ కు తెలియజేయగా, సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులకు కట్ట మరమ్మతులు వెంటనే చేపట్టాలని తహసిల్దార్ సూచించారు.

## కొడిమ్యాల లో ఘణంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో సోమవారం కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పునుగోటి కృష్ణారావు మాట్లాడుతూ మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ వర్గం అభివృద్ధి కి ఎంతో కృషి చేశారు అని అన్నారు.కరీంనగర్ కు స్మార్ట్ సిటి తీసుకురావటానికి అహర్నిశలు కృషి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం లో ఈ ప్రాంత అభివృద్ధి కి నిరంతరం కృషి కీలక పాత్ర పోషించారు అని అన్నారు పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండే మాజీ ఎంపి బోయిన్ పల్లి వినోద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రానున్న రోజులలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు వారికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుణుగోటి కృష్ణారావు,మండల పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొడిమ్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు కొత్తూరి స్వామి,మండల యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మా రెడ్డి, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఎస్ కె చాంద్ పాషా,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలు చేసిన మధుకు సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



కరీంనగర్ లోని కె ఎస్ ఎల్ గార్డెన్ లో 320జి లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కోరుట్ల,పరిసర ప్రాంతాలలో ప్రజలకు విశిష్ట సేవలు అందించిన ఆడెపు మదును 320జి మల్టిపుల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి ఆదివారం రాత్రి సన్మానించారు. కోరుట్ల ప్రాంతంలో ఇప్పటివరకు దాదాపు 5500 కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించినందుకుగాను మధుకు ఈ సన్మానం చేసినట్లు రాజారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 320జీ జిల్లా గవర్నర్ జిల్లా ఎన్ వి రావు, మొదటి జిల్లా గవర్నర్ కోదండరాములు, రెండవ జిల్లా గవర్నర్ మోర బద్రేశం,కోరుట్లలయన్స్ డాక్టర్ దిలీప్ రావు,గుంటుక ప్రకాష్,అల్లాడి ప్రవీణ్, పోతని ప్రవీణ్,చాపకిషోర్, కిరణ్, సురేష్ తదితరులు అభినందించారు.

## మురళి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణం లోనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రోడ్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొట్ట మురళి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీ పరంగా వచ్చే సహాయాన్ని అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో మురళి ఎంతో పోరాటం చేశారని కొనియాడారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ తోట నారాయణ , టి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు సామల వేణుగోపాల్ ,పొట్ట సురేందర్ తదితరులు ఉన్నారు.

## టాస్క్ భవనం ఆధునీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి..

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ సూచించారు. టాస్క్ కేంద్రంలో ల్యాబ్, క్లాస్ రూమ్ ఏర్పాటుకు అవసరమైన ఫర్నిచర్ సిద్ధం చేయాలని, త్వరగా ల్యాబ్ , క్లాస్ రూమ్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని టాస్క్ మేనేజర్ కు సూచించారు. అనంతరం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనీఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. – డి. ఈ. శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ.

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ.**

**సూర్య. ఇల్లంతకుంట**



తెలంగాణ ఉద్యమకారిణి వీర వనిత, తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ అని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలం లోని పెద్దలింగాపూర్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ నిర్మాణం చేపట్టి పూర్తిచేసి చాకలి (చిట్యాల)ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ను ముఖ్య అతిథిగా హాజరై, ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ ఒక కులానికో కాదని,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపిపి ఉట్కూరి వెంకట రమణారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పసుల వెంకటి,నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, తాజా మాజీ సర్పంచ్,ఎంపిటిసిలు గోడిశేల జితేందర్ గౌడ్, కరేదా స్వప్న కరుణాకర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు..

## నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన కవి దాశరథి

**సూర్య,రాయికల్**



నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచిన కవి దాశరథి కృష్ణమాచార్యులు అని తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు.రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో సోమవారం ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దాశరథి జీవితం విశేషాలు ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దాశరథి నా తెలంగాణ కోటి రతనాల వీణ అని,ఆనాటి నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన గొప్ప కవి దాశరథి అన్నారు.ఆవేశానికి అక్షరాన్ని తొడిగిన కవి దాశరథి కృష్ణమాచార్య అని,అగ్నిధార, రుద్రవీణ,మహాంధ్రోదయం వంటి ప్రసిద్ధ రచనలు చేశారని చెప్పారు.నాటిపాలకులు అతన్ని నిజామాబాద్ జైలు లో బంధిస్తే,జైలు గోడల మీద పద్యాలు రాశారని అన్నారు.మంచి సాహిత్యం గల అనేక సినిమా పాటలు అందించారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం చివరి ఆస్థాన కవి దాశరథి అని,కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు,రాష్ట్ర సాహిత్య అవార్డులు అందుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.రాజశేఖర్, ఉపాధ్యాయులు జె.రాజేశం, కె.ప్రశాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమ అధికారిగా బోనగిరి నరేష్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారిగా డా. బోనగిరి నరేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ధర్మపురి సి డి పి వో వాణి శ్రీ ఇంచార్జిగా వ్యవప ారించారు. కాగా బోనగిరి నరేష్ గతంలో ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి గా సుమారు 3 సంవత్సరాలు కొనసాగారు. అప్పట్లో ఆయనపై పలు అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో బాధ్యతల నుండి తప్పించారు. మరోసారి ఆయనకే జిల్లా ఇంచార్జి సంక్షేమ అధికారి గా బాధ్యతలు అప్పగించడం గమనార్హం. కాగా బాధ్యతలు చేపట్టిన ఆయన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ రాంబాబులను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్-2024 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలనుండి ప్రజా ఉపయోగకరమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం ఐడివోసి సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి 6వ ఎడిషన్ - ఇంటింటా ఇన్నోవేటర్-2024 కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులు రూపొందించిన అన్ని వర్గాల ఆవిష్కర్తల నుండి ఆవిష్కరణలను స్వీకరించడం జరుగుతుందని, గొప్ప ఆవిష్కరణలను ఎంపిక చేసి ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంబంధిత ఆవిష్కర్తలకు అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం జిల్లాకు ఒకరు చొప్పు న యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియ మించి ఇన్నోవేషన్ మిత్రలుగా, 3 నెలల కాలానికి సమన్వయకర్తలుగా పనిచేసి జిల్లా అధికారులు,



స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు, గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమై మారుమూల గ్రామాలకు కూడా ఆవిష్కరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నూతన ఆవిష్క రణలను తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. ఆవిష్కర్తలు దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 పంపించవచ్చని, దరఖాస్తులో ఆవిష్కర్త పేరు, వయసు, ఫోటో, వృత్తి, చిరునామా, ఆవిష్కరణ పేరు, 100 పదాలతో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ సంబంధిత హై రిజల్యూషన్ కలిగిన 4 ఫోటోలు, ఆవిష్కరణ విధులను ప్రదర్శించే 2 వీడియోలు ఆగస్టు 3 తేదీలోగా పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ కుమార్ , జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి , సైన్స్ అధికారి రాజశేఖర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నారాయణ ,బిసి వెల్ఫేర్ అధికారి సాయిబాబా, మైనారిటీ అధికారి చిత్రు , ఈ డి ఎం మమత , జిల్లా ఇన్నొవేషన్ కొ-ఆర్డినెట్వర్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమనిర్మాణాలు నిలిపివేయాలనీ ప్రజావాణిలో ఫిర్యాదు

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని ఐలాపూర్ రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ జగిత్యాల జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఈ భూమిని గతంలో దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులు కొలతలు చేసి హద్దులు ఏర్పాటు చేసారని కానీ కొందరు ఈ భూమిపై కన్నేసి పక్కన ఉన్న సర్వే నెంబర్ల భూములలో కొంత భూమిని కొనుగోలు చేసి దేవాలయ భూమికి సంబంధించిన భూమిలో హద్దులు చూపిస్తూ అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేసే వ్యక్తులపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## తిపన్నపేట ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్న పేట వైద్య ఉపకేంద్రం పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మమత పై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తిప్పన్న పేట వైద్య ఉప కేంద్రం వద్ద సోమవారం వారు మాట్లాడుతూ ఏఎన్ఎం గత కొంతకాలంగా విధులకు రావడంలేదని పరిసర గ్రామాల ప్రజలు జ్వరాలతో బాధపడితే చూసి తిపన్న పేట అంబేద్కర్ సంఘం నాయకులు జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు కాయితి శంకర్ కు సమాచారం ఇవ్వడంతో ఇక్కడికి రావడం జరిగిందన్నారు.ఆమె విధులు సరిగా నిర్వహించడం లేదని అధికారులకు తెలుపడం తో డ్యూటీకి రాకుండా ఉన్న ఆమె తమ తప్పును కప్పి పుచ్చుకునేతందుకు మా నాయకుడు కాయితి శంకర్ పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. విధుల పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తున్న మమత ఏ ఎన్ యం ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిపన్నపేట గ్రామ అధ్యక్షుడు చింతకుంట గంగాధర్, మాదిరి రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ఆశా వర్కర్ల నిరసన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆశా వర్కర్లు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలతో పాటు ఆరోగ్య శాఖ కమిషన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిక్సడ్ వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు.



## డిగ్రీ సెమిస్టర్ లో ఫెయిలయ్యానని విద్యార్థిని ఆత్మహత్య.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన నందగిరి శివాని(18) అనే డిగ్రీ విద్యార్థిని సెమిస్టర్ పరీక్షలు ఫెయిలయ్యాలని మనస్తాపంతో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు రాయికల్ ఎస్సై టి.అశోక్ తెలిపారు. పోలీసులు,కుటుంబ సభ్యుల వివరాలను ప్రకారం అయోధ్య గ్రామానికి చెందిన శివాని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలో ఫెయిల్ కావడంతో మనస్తాపం చెంది,ఈనెల 6వ తేదీన పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకోగా,వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం శ్రద్ధ హాస్పిటల్ జగిత్యాల్‌కు తరలించి, అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించి చికిత్స చేయించుతున్నారు.ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో ఆమెను మళ్ళీ ఈ నెల 21న హైదరాబాద్ నుంచి జగిత్యాలకు ప్రయివేటు హాస్పిటల్ కు తరలిస్తుండగా,మార్గమధ్యలోనే రాత్రి మృతి చెందినదని ఆయన తెలిపారు. మృతురాలి తండ్రి నందగిరి గంగారాం పిర్యాదు మేరకు కేసు నమోదు చ్టేసుకుని,దర్యాప్తు చ్టేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా బాధిత కుటుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరి వెంట గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడమల జీవన్ రెడ్డి, నాయకులు సంతోష్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు కుర్చీల వితరణ

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని గోడిషలపేట గ్రామంలో సోమవారం కందికట్ల రామలచ్చువ్వ జ్ఞాపకార్థం వారి కుమారులు కంధికట్ల రాజేష్ అంగన్వాడీ పాఠశాల లో 30 మంది విద్యార్థులకు కందికట్ల రామలచవ్వ ట్రస్ట్ తరపున కుర్చీలను అందజేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా వాలంటీర్ నీ నియమించడం కోసం రామలచ్ఛువ్వ ట్రస్ట్ తరుపున 3000 రూపాయల ఆర్థిక సాయం. అందజేశారు.ఈ సంధర్భంగా ట్రస్ట్ నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు కందికట్ల రాజేష్ ,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ఓరగంటి చిన్నక్క, అంగన్వాడీ వర్కర్ ఎండి షరీఫ,గోపు రాకేష్, చిలువేరు వెంకటేష్, సంద సంతోష్,ఓరగంటి పున్నయ్య, బత్తుల మహేందర్,గర్షకుర్తి దిలీప్ ,ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.



## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పనిచేయండి

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### - గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పనిచేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పదిహేను అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండల , కోరుట్ల పట్టణానికి చెందిన 7,12,000/- ఏడు లక్షల పన్నెండు వేళా రూపాయల విలువగల 28 సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీపీ తోట నారాయణ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ ,కౌన్సిలర్ పేర్ల సత్యం, పోగుల ఉమారాణి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆర్థిక చేకూర్పుగా సీఎం సహాయనిధి.

### - ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**



ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఆర్థిక చేకూర్పును ఇవ్వడానికే సీఎం సహాయ నిధి పథకం ఉపయోగపడుతున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం శ్రీరామ్ నగర్ కి చెందిన ఏ.లక్ష్మణ్ కి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 25,500 వేల చెక్కును,వీరాపూర్ గ్రామానికి చెందిన ఎస్.రాజవ్వా కి 11 వేలు,ఎన్.అఖిల్ కుమార్ కి మంజూరైన 11 వేలు,అల్లి పూర్ గ్రామానికి చెందిన డి.దుబ్బ రాజు కి మంజూరైన 5 వేల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో చాలా కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,దుమాల రాజ్ కుమార్,కత్రోజ్ గిరి,శరత్ రావు,జంగిలి శశి,తదితరులు పాల్గొన్నారు.

## దాశరథికి శత జయంతి నివాళి

**సూర్య జగిత్యాల**



నా తెలంగాణ కోటి రతనాల వీణ అని తెలంగాణ జాతీని జాగృతి పరచిన దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి సందర్భంగా సోమవారం జగిత్యాల కళాశ్రీ సాహితీ వేదిక అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దాశరథి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని త్వరలో కవి సమ్మేళనం, కవితల పోటీలు నిర్వహించబోతున్నట్లు కళాశ్రీ గుండేటి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల సరోజన, అయిత అనిత, కటుకం కవిత, లక్కారాజు శ్రీలక్ష్మి, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్, కల్లపెల్లి సరళ, ములస్థం లావణ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్య
దినపత్రిక
www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 23 జూలై 2024 5


## ఓబిసి డిక్లరేషన్ ప్రకటించాలని తహాసిల్దార్ కు

# వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సూచన మేరకు బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని నిరసనగా తాహాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీరిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న



హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హెూదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరువ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్యకోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుంది. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదు. కామారెడ్డిలో ప్రకటించిన విధంగా ఓబిసి డిక్లరేషన్ ప్రక్రియ ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించడం అయినది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరుసంపత్ కుమార్, దాసరికృష్ణ, ఉమ్మనవేణ అనిల్, భూసారపు అజయ్, కిరణ్ ,అనంతుల నాగరాజు, రాజు, చీర్లంచ తిరుపతి, పోగులశ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.



## పాత గృహలలో ఉండరాదు

**-తహసీల్దార్ ఆరిపోద్దిన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

భారీ వర్షాలతో కూలిపోయే గృహలలో ఎవరు ఉండరాదని కమాన్ పూర్ తహసీల్దార్ ఎండీ.ఆరిపోద్దిన్ ప్రజలకు సూచించారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గాదె మల్లమ్మ ఇంటిని తహసీల్దార్ ఆరిపోద్దిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత గృహాల్లో గోడలు కూలి పోయే ప్రమాదం ఉందని, వాటిలో నివాసము ఉండకూడదని ప్రజలను కోరారు. భారీ వర్షాలతో గోడలు తడిచి కూలే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా ఈ వర్షాల వల్ల పాత ఇండ్లు కూలిపోయే స్థితి నెలకొందని,అటువంటి ఇండ్లలో ఉంటే ప్రాణ నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఆయన వెంట ఆర్.ఐ గౌతమ్, గ్రామ కార్యదర్శి ప్రసాద్ ఉన్నారు.

## రైస్ మిల్లులో సివిల్ సప్లై అధికారుల తనిఖీలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామం లోని అన్నదాత ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో సోమవారం సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రికార్డులను సేల్స్ రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, డిఎం శ్రీకాంత్, డి టి సి ఎస్ రాథోడ్ ,డిప్యూటీ తాహసిల్దార్ శంకర్, ఎఫ్ ఐ మల్లికార్జున రావు, ఆర్ఐ రాజేందర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ పాల్గొన్నారు.



## ప్రమాదానికి బాధ్యులైన అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

**-టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసిపి–2 ప్రాజెక్టులో జరిగిన ప్రమాదానికి బాధ్యులైన అధికారులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆర్జీ–3 డివిజన్ ఓసిపి–2 ప్రాజెక్టులో యూనియన్ ఆర్జీ–3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థలో ఒకే కుటుంబం, లక్ష్యసాధన అనే సూత్రం మర్చిపోయి కార్మికులు వేరు అధికారులు వేరు అనే నినాదానికి యాజమాన్యం తెరలెపిందని విమర్శించారు. ప్రమాదానికి రెండు రోజుల ముందుగా అదే దారి నుంచి వెళ్తున్న జీఎం, ప్రాజెక్టు ఆఫీసర్, మేనేజర్ ఇట్టి విషయాన్ని గమనించకపోగా పైపు లీకేజీ పనులలో ఇరుకైన గుంత తవ్వి అందులో పని చేయించడం మూలానే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఇరుకైన గొంతులో పనిచేయడం ఎంత మాత్రం శ్రేయస్సు కాదని అక్కడ పనిచేయడానికి వెళ్ళిన ఉప్పు వెంకటేశ్వర్లు తెలిపినప్పటికీ పెడచెవిన పెట్టిన అధికారులు ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పని సమయంలో రక్షణ చర్యలు పాటించని ఓసిపి టు యజమాన్యం ప్రమాదం జరిగిన తరువాత వారిని రక్షించే చర్యల్లోను కాలయాపన చేయడం మూలానే ఇద్దరు కార్మికులు మరణించారని అన్నారు. ప్రమాదానికి బాధ్యులైన అధికారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపట్టిన పక్షంలో టీబీజీకేస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు చేపట్టుతామని హెచ్చరించారు. ఈ గేట్ మీటింగ్ లో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు దేవ శ్రీనివాస్ పాశం శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రావు, బొడ్డు వినయ్ కుమార్, గండి శీను, దాసరి మల్లేష్, రమేష్, సదానందం, రవి శంకర్, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, గణేష్, సురేష్, సతీష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం

**- మధ్యాహ్న భోజనం పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, మాజీ వార్డు సభ్యులు ఆకోజ్ అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించాలని తెలియజేయడం జరిగింది. అలాగే విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని స్వాగతం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఢిల్లీ నుండి గోదావరిఖని వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ను మంథని నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు నాగినేని జగదీశ్వరరావు సోమవారం ఎన్ టీపీసీ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంథని నియోజకవర్గంకు సంబంధించిన పలు అంశాలను చర్చించినట్లు జగదీశ్వర్ రావు తెలిపారు.

## మాదక ద్రవ్యాలు, రవాణా పై పోలీసుల విస్తృత తనిఖీలు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలన, అక్రమ రవాణా పై పోలీసులు ఉక్కుపాదం మోపాలనే లక్ష్యంతో జరుపుతున్న నిరంతర తనిఖీలలో భాగంగా సోమవారం పెద్దపల్లి డిసిపి చేతన ఆదేశాల మేరకు ఏసీపి గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో పెద్దపల్లి సిఐ కృష్ణ, ఎస్సై లక్ష్మణరావు లు పెద్దపల్లి రైల్వే స్టేషన్, బస్టాండ్ లలో నార్కోటిక్ ట్రయినింగ్ స్నిఫర్ డాగ్ తో విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులను, పార్సల్ కేంద్రాలను, ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు

## నూతన ఉపాధ్యాయురాలు నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు ప్రైమరీ స్కూల్ కి నూతనంగా ఉపాధ్యాయురాలను నియమించడం జరిగింది. ఉపాధ్యాయురాలను పన్నూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి సన్మానించడం జరిగింది.ఇంతకు ముందు విధులు నిర్వహిస్తున్న సంధ్యారాణి ని సన్మానించారు.తదుపరి సంధ్యారాణి కేశనపెల్లికి బదిలీపై వెళ్తున్నందుకు వారిని మర్యాదపూర్వకంగా కలిసి వీడ్కోలు పలికారు.అలాగే నూతనంగా నియామకమైన ఉపాధ్యాయురాలను తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షకు 505 మంది హాజరు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో సోమవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు 505 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 550 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 505 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్ష కోసం జిల్లా వ్యాప్తంగా మూడు పరీక్ష కేంద్రాల ను ఏర్పాటు చేశారు. పెద్దపల్లిలో రెండు, మంథని లో ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, సోమవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఈ.ఓ. తెలియజేశారు.



# సూర్య

www.suryaa.com




### వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించాలంటూ

## అఖిలపక్ష ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దండం పెట్టినం... దరఖాస్తులు ఇచ్చిన...అయినా స్పందన లేకపోవడంతో దండయాత్రకు వస్తున్నామని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కూరపాటి రమేష్ అన్నారు.నేతన్నల సమస్యల కోసం సిరిసిల్లలో నేటి నుండి అఖిలపక్షం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని సంక్షోభాన్ని నివారించాలని కోరుతూ విద్యుత్ సమస్య పరిష్కరిం చాలని, నేతన్నలకు ఉపాధి కల్పించాలని,పెండింగ్ బకాయిలు ఇప్పించాలని, వర్కర్ టు ఓనర్ పథకం అమలు చేయాలని నేత కార్మికులకు యారన్ సబ్సిడీ విడుదల చేయాలని కోరుతూ సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.ఇట్టి దీక్ష ప్రారంభంకి ముఖ్యఅతిథిగా తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ హాజరై దీక్షల శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సిరిసిల్లలో వస్త్ర సంక్షోభంలో కురుక పోయి వస్త్ర పరిశ్రమ మీద ఆధారపడిన వారందరికీ ఏడు మాసాల నుంచి ఉపాధి కోల్పోయి పది మంది కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం లేదన్నారు.పూర్తిగా నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తూ ఉందని,సమస్యలను పరిష్కరించాలని నేతన్న పోరు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో చేస్తామని ప్రకటించగా ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యల ను పరిష్కారం చేస్తామని యాత్రను వాయిదా వేయమని కోరడంతో వాయిదా వేయడం జరిగింద న్నారు. 20 రోజులైనా ప్రభుత్వం నుండి ఎలాంటి చలనం లేకపోవడంతో ఈరోజు నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింద న్నారు.రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా నేడు అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని,25న సిరిసిల్ల పట్టణ బంద్,చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని26న నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి కూడా వస్త్ర పరిశ్రమ మీద జీఎస్టి విధించి పరిశ్రమ సంక్షోభానికి ప్రధాన కారణంగా కేంద్రం వ్యవస్థ ఉంది కంచె చేను మేసే విధంగా బిజెపి వ్యవహరి స్తుందని,ఒక దిక్కు సమస్య సృష్టిస్తూ సానుభూతి ప్రదర్శించడం సరి కాదన్నారు. నిజంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కి నేతన్నల మీద ప్రేమ ఉంటే ఈ సమస్య పరిష్కారానికి వెంటనే ప్రధానితో మాట్లాడి పరిష్కరించాలని,కేంద్రం నుండి వస్త్రాల ఆర్డర్లు తీసుకువచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలని అన్నారు.ఈ దీక్షల శిబిరంలో తాటిపాముల దామోదర్,ఆడెపు భాస్కర్,కట్టెకోల లక్ష్మీ నారాయణ,సిరిసిల్ల రవీందర్,అజ్జ వేణు,కుమ్మరి కుంట కిషన్, కోడం శ్రీనివాస్,గంగుల శ్రీనివాస్, అన్నల్దాస్ శ్రీనివాస్,బొడ్డు శ్రీధర్,శ్రీగాద విష్ణు, మండల బాలరాజు,శ్రీరాం సత్యం,మండల రాజు, గాజుల లింగం తదితరులు పాల్గొన్నారు.

### బాధితులకు సత్వర న్యాయం

## చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజల వద్ద నుండి స్వీకరించిన ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం ఉదయం10 గంటల నుండి 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఎస్పీ 18 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధన లకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని వివిధ ప్రాం తాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధ వంతంగా సేవలందిస్తున్నామన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాం ఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరు గా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమై నంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ వెల్లడించారు.

## ఆర్‌బిఎస్ కే ప్రోగ్రాంలో విద్యార్థులకు రక్త పరీక్షలు

**సూర్య. ఇల్లంతకుంట**



ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆర్ బిఎస్ కే (ఏనేమియా ముక్స్ భారత్ ప్రోగ్రాం )లో విద్యార్థిని, విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధి కారిణి ప్రమోద తెలిపారు. సోమవారం మండలం లోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు స్క్రినింగ్ చేసినట్లు, విద్యార్థుల్లో హేమోగ్లోబిన్ ఎంత శాతం వుందో తెలుసుకునేందుకు రక్త పరీక్షలు చేసి, హేమోగ్లోబిన్ తక్కువగా వున్న వారికి ఐరన్ మాత్రలు అందజేసినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి బరువు, ఎత్తులను పరిశీలించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నట్లు చెప్పారు.అనంతరం వర్షకాలపు సీజినల్ వ్యాదుల గూర్చి చెబుతూ పరిసరాల పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని,ఉపాధ్యాయులు,వైద్యులు బాషా, ఫార్మాసిస్ట్ అర్చన, ఏఎన్ఎం రేణుక,ఆశ కార్యకర్తలు భారతి, సరిత,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

**సూర్య కోనరావుపేట**

రుణమాఫీ అమలు చేసి రైతు బాంధవుడిగా సీఎం రేవంత్ రెడ్డి నిలిచారని, ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... . ప్రజా పాలన కాంగ్రెస్ తోనే సాధ్యమని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాడ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాసాల మల్లారెడ్డి, కొక్కుల నర్సయ్య, గుండెకర్ల ప్రసాద్,సంజీవరావు, శంకర్రావు,రాంరెడ్డి రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణి దరఖాస్తులు ఎప్పట కప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశిం చారు. జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలోని ఆడిటోరి యం లో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సోమవారం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణి కు వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారని తెలిపారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖ కు 52, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 11, డీపీఓకు 4, ఉపాధి కల్పన కార్యాలయానికి, డీపీఆర్ఈ, ఎస్డీసీ, జిల్లా సంక్షేమ శాఖ కు మూడు చొప్పున, తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయానికి, ఆర్ అండ్ బీ, వ్యవసాయ శాఖకు, ఎక్సైజ్ శాఖకు, పౌర సరఫరాల శాఖ కు, విద్యాశాఖకు రెండు చొప్పున, వేములవాడ, గంభీరావుపేట, చందుర్తి, బోయినపల్లి ఎంపీడీవో కార్యాలయాలకు, ఎస్సీ అభివృద్ధి శాఖకు, సర్వే, డీసీఓ బీసీ, ఎస్పీ కార్యాల యం, డీఎంహెచ్ఓ, జడ్పీ సీఈవో కార్యాలయాలకు ఒకటి చొప్పున దరఖా స్తులు వచ్చాయి. మొత్తం 101 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలి పారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజే శ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రచయితల ఆధ్వర్యంలో జూకంటికి ఘన సత్కారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహా కవి దాశరథి పురస్కార పురస్కారం అందుకోనున్న జూకంటి జగన్నాధమును పలువు రు ఘనంగా సత్కరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ కార్య నిర్వహణలో జరిగిన దాశరథి శత దయంతి ఉత్సవంలో దాశరథి అవార్డు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జూకంటి జగన్నాథంను ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో డాక్టర్ జనపాల శంకరయ్య,ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్,సహా అధ్యక్షులు కోడం నారాయణ,ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్,ముడారి సాయికుమార్, ఆడెపు లక్ష్మణ్,అందే రమేష్, గుండెల్లి వంశీకృష్ణ,దొంత దేవదాసు,మొదలైన కవులు పాల్గొన్నారు.

### యువత గంజాయికి అలవాటు పడి

## ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**-సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి**

**-గంజాయి కేసులో ఇరువురు నిందుతుల అరెస్ట్,రిమాండ్**

**-100 గ్రాముల గంజాయి,బైక్, రెండు మొబైల్స్ స్వాధీనం.**

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంటలో గంజాయి విక్రయ కేసులో ఇరువురి నిందితులైన మండలం లోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి నాగిరెడ్డి ,పద్మనగం (కరీంనగర్)చెందిన గుర్రాల నిఖిల్ రెడ్డి అనే నిందుతులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్ లు కలిసి సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో విలేఖరుల ఎదుట వెల్లడించారు.ఈ సందర్భంగా సి.ఐ మొగిలి మాట్లాడు తూ ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామనికి చెందిన చింతలపల్లి నాగిరెడ్డి అనే వ్యక్తి కరీంనగర్ లో ఒక వాటర్ ప్లాంట్ లో పని చేస్తూ కరీంనగర్ కి చెందిన గుర్రాల నిఖిల్ రెడ్డి తో పరిచయం ఏర్పడి,ఇరువురు వ్యక్తులు గంజాయి తాగడానికి అలవాటు పడి కరీంనగర్ లో తెలియని వ్యక్తి వద్ద తాగడానికి ,అమ్మడానికి గంజాయి కొనుగోలు చేసి ఇల్లంత కుంట మండలం వంతడుపుల గ్రామంలో అమ్మడానికి వస్తున్నారన్న సమాచారం మేరకు వంతడుపుల గ్రామ శివారు లో సోమవారం ఉదయం11 గంటల సమయంలో ఇరువురు నిందుతులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి,రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.యువత గంజాయి కి అలవాటుపడి ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకో వద్దని,తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త గా ఉండాలని తరచు వారిని గమనిస్తూ ఉండాలని సిరిసిల్ల రూరల్ సి ఐ మొగిలి అన్నారు. గంజాయి విక్రయ నిందితుల అరెస్టు, రిమాండ్ చేసినట్లు తెలుపుతూ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి విక్రయాలు, సేవించిన యువకుల పట్ల ప్రజలు ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం 100 డయల్ ద్వారా,టాస్కోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారాన్ని ఇవ్వొచ్చని తెలిపారు. గంజాయి అక్రమంగా రవాణా చేసిన,విక్రయించిన తగిన వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రియారిటి ఇవ్వండి..

## - అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంబీ రికార్డులు సత్వరమే పూర్తి చేయండి..

## - వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**05 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 223 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 28 పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 8, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 12, కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయానికి 12, గంగాధర తహసిల్దార్ కార్యాలయానికి 12, రామడుగు తహసీల్దార్ కార్యాలయానికి 7 దరఖాస్తులు వచ్చాయి. మిగతావీ వివిధ కార్యాలయాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

**సత్వరమే ఎంబీ రికార్డులు చేయాలి.. బిల్స్ క్లియర్ కావాల్సిందే..**

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులు ఇంజనీరింగ్ అధికారులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాలల పనులకు సంబంధించి ఎంబీ రికార్డుల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పాఠశాలలో పూర్తయిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో పనులు పూర్తయిన చోట వెంటనే ఎంబీ రికార్డులు చేయాలని పేర్కొన్నారు. అనంతరం బిల్స్ క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పనులకు సంబంధించిన నిధులు క్లియర్ అయ్యేలా చూడాలని స్పెషలాఫీసర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు పనులన్నీ పూర్తయ్యాయని, ఇంకా ఏమైనా పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పనులకు సంబంధించిన బిల్స్ పెండింగ్లో ఉండకుండా చూసుకోవాలని, 100% బిల్స్ చెల్లించాలని పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు ఫీల్డ్ విజిట్ చేయాలని పేర్కొన్నారు. తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.



**వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి..**

జిల్లాలో గత రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అధికారులంతా మండల కేంద్రాల్లో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని పేర్కొన్నారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారుల దృష్టికి సమాచారం అందించాలని పేర్కొన్నారు. వన మహోత్సవాన్ని అధికారులు అంతా పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

**ఇన్స్పైర్ మానక్ అవార్డులకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు.**

ఆయా కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీఈవో జనార్దన్ రావు, ఏవో సుధాకర్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఒడిలో కమనీయ దృశ్యం

# రాయికల్ జలపాతం

### - సందర్శకులను ఆకట్టుకుంటున్న జలపాతం దృశ్యాలు

**సూర్య సైదాపూర్**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని రాయికల్ జలపాతం అందాలను చూడడానికి సందర్శకులు పోటెత్తారు. ప్రకృతి ఒడిలో కొండలపై నుండి జాలు వారుతున్న రాయికల్ జలపాత రమణీయ దృశ్యాలు చూసి ఆస్వాదించడానికి పెద్ద ఎత్తున సందర్శకులు జల పాతం వద్దకు తరలివస్తున్నారు.రాయికల్ గ్రామం నుండి జలపా తానికి వెళ్లడానికి ఉన్న మట్టి రోడ్డు వర్షపు నీటితో బురదమయం కావడంతో వాహనాలలో వెళ్లడానికి సందర్శకులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సందర్శకులు వందల కొద్ది వాహనాలతో ఉన్న చిన్నపాటి మట్టి రోడ్డు పై రావడంతో రద్దీ నెలకొంది. సందర్శకుల వన భోజ నాలు, వీకెండ్.సెలబ్రేషన్స్ తో జలపాత ప్రాంతం కళకళలా డుతోం ది. కుటుంబ సభ్యులతో సహా వచ్చి రాయికల్ జలపాతం వద్దకు వెళ్లి ఆహ్లా దకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. జలపాతం వద్దకు వచ్చే సందర్శకులు తగిన జాగ్రత్తలు పాటించాలని పోలీస్ లు సూచిస్తున్నారు.



# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి..

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**01 సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలైన గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరని అర్హులు ఎవరైనా ఉంటే గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రశీదుతో ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# "సూర్య"కథనానికి స్పందన.

## - కాలనీలో నిల్వ ఉన్న నీటిని తొలగించిన అధికారులు,సిబ్బంది.

**సూర్య, రాయికల్**



సూర్య ఎఫెక్ట్

రాయికల్ మండలంలోని రామాజీ పేట గ్రామంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని హరిజన కాలనీ లోనీ ఇండ్ల మధ్య నీరు చేరి నిల్వ ఉండడంతో, క్రిమి కీటకాలు పాములు వస్తున్నాయని,కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్న సమస్య పట్ల సోమవారం "భారీ వర్షాలకు ఇండ్లలోకి చేరిన వరద నీరు" భయాందోళనకు గురవుతున్న కాలనీవాసులు" అనే శీర్షికన వార్త కథనం ప్రచురితమయ్యింది దీనికి స్పందించిన రాయికల్ తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం,ఎంపీడీవో చిరంజీవి సమస్య పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కు సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడంతో,వెంటనే స్పందించిన గ్రామ కార్యదర్శి మహేష్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి కాలనీలో నిలువ ఉన్న వరద నీరు తొలగేల చర్యలు చేపట్టారు.అనంతరం సానిటేషన్ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కాలనీవాసులు అధికారులకు,సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ కుట్రలను తట్టుకొని నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మేడిగడ్డ బ్యారేజీ మొత్తం కుంగిపోయింది..! కాళేశ్వరం కొట్టుకుపోయింది అని కాంగ్రెస్ పార్టీ, వందల కొద్ది యూట్యూబ్ ఛానెళ్లు నెలల పాటు దుష్ప్రచారం చేసినా..! వాళ్ళ కుళ్లును, కుతంత్రాలును కడిగేస్తూ లక్షల క్యూసెక్కుల వరద నీరు నేడు మేడిగడ్డ వద్ద ప్రవహిస్తుందని కాంగ్రెస్ కుట్రలను తట్టుకొని నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు.. నిండుకుండలా మేడిగడ్డ బ్యారేజీ ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.కరీంనగర్ తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలని చూసి ఓర్వలేని సన్నాసులు ఎన్ని కుట్రలు చేసినా ఎప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార.. సజీవ జలధార..అని మొత్తం ఇన్ఫ్లో వచ్చేసి 8 లక్షల 20 వేల క్యూసెక్కులు..! అవుట్ ఫ్లో వచ్చేసి 8 లక్షల 20 క్యూసెక్కులు....! 85 గేట్లు ఉంటే 85 గేట్ల నుండి అన్ని నీళ్ళు క్రిందికి పారుతున్నాయి..! 6 రోజుల్లో 73 %వీజ% లు సముద్రం పాలు అవుతుందని అన్నారు.7 వ బ్లాక్ లోని 20, 21, పిల్లర్ లు సురక్షితంగా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వింత వాదన చేస్తుదని.. మేడిగడ్డ గేట్లు మూస్తేనే ప్రాజెక్టు గురించి తెలుస్తుందని అంటున్నారని...నీళ్ళ ఉధృతిని బట్టి గెట్లు తెరవడం కాని, మూయడం కాని జరుగుతుంది... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, లు ఎవరో చెబితే గేట్లు తెరవడం కాని, మూయడం కాని జరగదు...అది నీళ్ళ యొక్క వరద మీద ఆధారపడి ఉంటుందని అన్నారు.ఈ అసమర్థ కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులో నీళ్లు లేనప్పుడు మరమ్మత్తులు మరచి, ఈరోజు ప్రాజెక్టు యొక్క నాణ్యత గురించి మాట్లాడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని అన్నారు.ఎండాకాలంలో ఏ బస్సులైతే ఏసుకుని మీరూ,మీ సహచర మంత్రివర్గం కాళేశ్వర కూల్చే యాత్రకు పోయిర్రో..! అదే మంత్రి వర్గం మళ్లీ అవే బస్సులేసికుని నేడు ఒక పర్యటన చేపట్టి కాళేశ్వర ప్రాజెక్ట్ నేటి పరిస్థితిని సందర్శించవలసిందిగా సిఎంను కోరారు.కెసిఆర్ పై కోపంతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని అన్నారు.



# ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 37 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీలకు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలి

**సూర్య చిగురు మామిడి....**



తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చి ఇప్పటికీ 8 నెలలు అవుతోంది.అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనే సామెత లాగా ఉంది రేవంత్ రెడ్డి పాలన.ఓబీసీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి డిమాండు చేస్తూ బీజేపీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దాస్ సతీష్ ఆద్వర్యంలో చిగురుమామిడి మండల mroకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ తో కలిసి గార్దస్ సతీష్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని, ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారని ఆరోపించారు.బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హెూదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదనీ అన్నారు.ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు.అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు, ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని అన్నారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపారని అన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు తీసుకోకపోవడంతో నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మీ ద్వారా ప్రభుత్వము దృష్టికి తీసుకురావడం జరుగుతూంది.ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు పడాల శ్రీనివాస్ ,ఓబీసీ మండల కార్యదర్శి నడిగోట్టు కిరణ్,రాజయ్య,కొలిపాక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన అధికారులు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ పరిధిలోని గోదావరి నది పరివాహక ప్రాంతాలైన కలమడుగు బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని మండల పంచాయతీ అధికారి రామ కృష్ణంరాజు సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల దృశ్య వాతావరణ శాఖ వారు జిల్లా కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో లచ్చాలు, ఎంపీ ఓ రామకృష్ణ రాజు సూచించారు. మూడు రోజులు భారీ వర్షాల కారణంగా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయి కావున ప్రమాదకరంగా ఉన్న చెరువుల కుంటల వద్దకు పిల్లలు యువత ఎవరు చెరువుల వైపు వెళ్ళద్దు అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిథిలమైన గోడలు,చెట్ల వద్ద, విద్యుత్ స్తంభాల ప్రక్కన నిలబడరాదని ముఖ్యంగా పిల్లలను వర్షపు నీటిలో ఆడుకోవడానికి బయటకు పంపించవద్దని తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో 100 నెంబర్ను సంప్రదించాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**సూర్య చిగురుమామిడి**



ఇటీవల మృతి చెందిన కరీంనగర్ 1 డిపో ఆర్టీసీ డ్రైవర్ చిట్యాల మనోహర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధుల పట్ల అంకిత భావంతో పనిచేసే మనోహర్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం, సంస్థ నుండి రావలసిన బెనిఫిట్స్ తక్షణమే ఇచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు గునుకుల మధు సుధన్ రెడ్డి, కూన పోషయ్య, ముత్యం చంద్రయ్య, మోహన్, ఎల్లయ్య, రాము రెడ్డి, బాల్ రెడ్డి మల్లవ్వ తదితరులు ఉన్నారు.

## నిజాయితీ చాటుకున్న మహిళ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన నీర్ల విజయ అనే మహిళ రూ.80 వేల విలువ గల ఫోన్ రామగిరి ఎస్సై కాట్రపు.సందీప్‌కు అప్పగించి నిజాయితీ చాటుకుంది. వివరాలకు వెళ్తే కల్వచర్ల గ్రామానికి చెందిన చెలుపూరి రాజమౌళి తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో తన జేబు నుండి ఆపిల్ ఫోన్ పడిపోయింది. ఇది కాస్త విజయకు దొరికింది. దాన్ని స్థానిక ఎస్సై సందీప్ సమక్షంలో రాజమౌళికి అందజేయడం జరిగింది. కాగా సెల్ఫోన్ అప్పగించిన విజయను ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఎస్సై కె. సందీప్ లు మహిళను అభినందించారు.

## ఆ ఉపాధ్యాయుల ఆలోచన అభినందనీయం

**-సొంత డబ్బులతో పిల్లలకు యూనిఫాంలు**

**సూర్య, హుజురాబాద్**



ప్రైవేటు పాఠశాలల్లో దీటుగా తమ పాఠశాలలో చదివే పిల్లలు ఉండాలని భావించిన ఆ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం తమ సొంత డబ్బులతో పిల్లలకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేసి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో చదివే 80 మంది బాల బాలికలకు ఆ పాఠశాల హెచ్ఎం బి. తిరుమల, ఉపాధ్యాయ బృందం తమ సొంత డబ్బులతో స్పోర్ట్స్ యూనిఫామ్ లను కొనుగోలు చేసి సోమవారం పాఠశాలలో మండల విద్యాధికారి కే. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద పిల్లలకు ప్రైవేటు పాఠశాల మాదిరిగా మంచి బట్టలు ఉండాలనుకునే ఆలోచన రావడం, దానికి అందరూ కలిసి సొంత డబ్బులతో కొనుగోలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ఉపాధ్యాయ బృందం చేసిన పని ఇతరులకు ఆదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బొరగాల తిరుమల, ఎండి. ఆసియా, రోజా రాణి, పలకల ఈశ్వర్ రెడ్డి, అర్చన, వస్థి మాధవీలత, శ్రీలత, విజయ, మారుతి, ప్రసాద్, సంపత్ కుమార్, సొల్లు సారయ్య, స్వామి రావు, శ్రావణి, శ్రీనివాస్, రాములు, జమునారాణి, కందుకూరి శోభారాణి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోయినిపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య మానకొండూర్**



మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మాజీ జడ్పీటీసీ తల్లపెల్లి శేఖర్ గౌడ్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణా ఉద్యమంలో తెలంగాణా రాష్ట్రసమితి తో వెన్నంటి ఉండి పార్టీకి ప్రజలకు ఒక వారదలి పనిచేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. వృత్తినిత్య న్యాయవాది గా ఉన్న తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్నికి చెలించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశిలకంగా పాల్గొన్నారని తెలిపారు. కరీంనగర్ స్మార్ట్ సిటీగా ఎన్నిక కావడంలో వినోద్ కుమార్ పాత్ర కిలంకం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అత్యున్నపదవులు వరించాలని వారు అఖంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు ,నాయకులు అడప శ్రీనివాస్, పడాల సతీష్ గౌడ్, శాతరాజు యాదగిరి, ఎరుకుల శ్రీనివాస్ గౌడ్, రెడ్డి సంపత్ రెడ్డి, రమేష్ ,తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జీ.ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-2 గనిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉప్పుల వెంకటేశ్వర్లు, గాదం విద్యాసాగర్ కుటుంబ సభ్యులను సోమవారం ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పరామర్శించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సంతాపాన్ని ప్రకటించారు.సింగరేణి సంస్థ పరంగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు వై.వి రావు, జూపాక రామచందర్, ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీనారాయణ, సీనియర్ పిఓ బి. మురళి తదితరులు ఉన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి అనూష**

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతులు, రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఏవో అనూష, ఏఈఓ సందీప్, శిరీష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల లోపు గల రైతులు అర్హులని రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారం, భూమి పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంక్ ఖాతా, పట్టాదారు యొక్క ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్ వివిధ జిరాక్స్ ప్రతులను ఆగస్టు 5వ తేదీ లోపు మీ మీ కస్టర్ల లోని వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని కోరారు అలాగే గతంలో రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులు ఏమైనా ఇతరత్రా కారణాల వల్ల మార్పులు చేర్పుల కోసం మరియు ఇంతవరకు రైతు బీమా అప్లై చేసుకుని రైతులు మండలంలో 116 వరకు కొత్త రైతులు ఉన్నారని వారందరూ అప్లై చేసుకొనుటకు మార్పులు చేర్పుల కోసం చివరి తేదీ 30వ తేదీ వరకు అవకాశం ఉందని 30 వ తేది లోపు గా అప్లై చేసుకోవాలని ఇట్టి విషయాన్ని రైతులు గమనించాలని తెలిపారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ హెచ్ఎం రాజన్న మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన అంగీరక పెద్ద రాజన్న (94) రిటైర్డ్ హెచ్ఎం అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల కంటి శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు రాగా అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య, అయిదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కలరు. పెద్ద రాజన్నగా హుజురాబాద్ లో ఆయన అందరికీ సుపరిచితులు. ఈ ప్రాంతంలోని విద్యారంగానికి ఆయన సేవలు చిరస్మరనీయమని పలువురు అన్నారు.

**-ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ....**

అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ హెచ్ఎం పెద్దరాజన్న కుటుంబాన్ని సోమవారం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వీరస్వామి, ఈశ్వరయ్య, వి. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసిందని బిజెపి ఓబీసీ మోర్చా హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంట సంపత్, మండల అధ్యక్షులు మండల సాయిబాబాలు సోమవారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తహశీల్దార్ విజయకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు అనేక హామీలు ఇచ్చి వాటిని మరిచిపోయారని అన్నారు. రిజర్వేషన్ల పెంపు విషయంలో గానీ, బీసీల అభివృద్ధి విషయంలో గాని, బీసీ సబ్ ప్లాన్ విషయంలో గానీ, ఎంబీసీ ప్రత్యేక విభాగం ఏర్పాటులో కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంతో ఉందని అన్నారు. ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, ఇప్పటికైనా న్యాయం చేయాలని, లేని పక్షంలో బిజెపి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, బీజేపీ నాయకులు నల్ల సుమన్, బొరగాల సారయ్య, మునిగంటి నాగరాజు, పంజాల రేవంత్, ఆవుల సదయ్య, కొలిపాక వెంకటేష్ పాల్గొన్నారు.

# జిపి ఫెండింగ్ బిల్లుల చెల్లింపుకై మాజీ సర్పంచుల జె ఏ సి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

**సూర్య, ఇల్లంతకుంట**

గ్రామపంచాయితీ ల ఫెండింగ్ బిల్లుల చెల్లింప ులకై తాజా మాజీ సర్పంచుల జెఏసి జిల్లా, మండల కమిటీ ఆధ్వర్యంలో మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ కు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం మంజూరు చేసిన సిఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్తమానికి రాగా తాజా మాజీ సర్పంచుల జె ఏ సి జిల్లా అధ్యక్షులు అక్కేనపెల్లి కరుణాకర్, మండల సర్పంచ్ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు చల్ల నారాయణ, కమిటీ సభ్యులు కలిసి ఎమ్మెల్యే కు ఫెండింగ్, రావాల్సిన బిల్లుల చెల్లించే విధంగా,పలు అంశాల తో కూడిన వినతిపత్రాన్ని అందజే శారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తాజా మాజీ సర్పంచ్ల జెఏసి జిల్లా కమిటీకి హామీ ఇవ్వగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, జిల్లా కార్యదర్శి చల్ల నారాయణ, జిల్లా నాయకులు పడిగల రవీందర్, తాడేపు ఎల్లం, ఏనుగుల కేశవరావు, దోమకొండ ఎల్లం, ఇల్లంతకుంట మండల మాజీ సర్పంచులు శ్రీలత నరేందర్ రెడ్డి, చింతలపల్లి తిరుపతిరెడ్డి, ఎలుక పద్మ కనుకయ్య , రాగటి శిరీష శేఖర్, చింతలపల్లి రవీందర్ రెడ్డి, ఎలుక లక్ష్మి స్వామి, ఎర్రవెల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సేవలు మరువలేనివి

**సూర్య చిగురు మామిడి...**



చిగురుమామిడి మాజీ ఎంపీపీ చాడ ప్రభా కర్ రెడ్డి మండల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు డు భోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మాజీ జెడ్పిటిసి అందే స్వామి, డిసిసి అధి కార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని రేకొండ గ్రామంలో స్వర్గీయ మాజీఎంపీపీ చాడ ప్రభాకర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి ప్రభాకర్ రెడ్డి విగ్రహం వద్ద పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి చిన్నతనం నుండి సేవాభావం కలిగి, అనేక మందిని చేయూతను అందించాడని అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేవారని ప్రతియేట ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు పారితోష కం అందజేస్థామన్నారు . పార్టీలకు అతీతంగా ప్రభాకర్ రెడ్డికి జిల్లాలోని మంచి గుర్తింపు ఉందని అన్నారు. కుమారులు సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,చాడ మురళీధర్ రెడ్డి సొంత గ్రామంలోని పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియా డారు. ఆశయాలను తన కుమారులు ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీగా ఎంపీపీగా మండలానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పరకాల కొండయ్య, తమ్మిశెట్టి రవీందర్, మండల కొమురయ్య, బోయిని పటేల్, సూరం రాములు, విలాసాగరం అంజయ్య, మొగిలి ఓదెలు, మోర ప్రవీణ్, చాడ వీరారెడ్డి, నారాయణరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించా లని జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లు ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వారి సమస్యలు పరిష్కరిం చాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు.సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్,జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం వారి ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడి పని చేస్తూ సేవలందిస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింద న్నారు.ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని జిల్లాలో ప్రాథ మిక ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఆశ వర్కర్లు ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో వీరు కూడా భాగస్వాములు అవుతున్నారని,అయినా విరి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆశా వర్కర్లకు పనిభారం పెంచుతుందని, పారి తోషకాలు మాత్రమే అంది స్తుందని,వీరికి ఫిక్స్డ్ తనం చెల్లించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల గడుస్తున్నా వీరికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ, అన్నల్దాస్ గణేష్,ఎలిగేటి రాజశేఖర్,యూనియన్ అధ్యక్ష ురాలు మంజుల,కార్యదర్శి జయశీల, భారతి,చంద్రకళ, లత,లావణ్య, పద్మ,లక్ష్మి పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమైన విద్య వారోత్సవాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నూతన జాతీయ విద్యా విధానం 2020 అమలులోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం నుండి ఈనెల 29 వరకు వారం రోజులు విద్యా వారోత్సవాలు నిర్వహిసు న్నట్లు డీఈవో మాధవి తెలిపారు. వారంలో ప్రతిరోజు ఒక ఇతివృత్తంతో పాఠశాలలో రోజువారి సాధారణ బోధనకు ఆటంకం కలగకుండా నిర్వహించడం జరుగుతుందని డీఈవో తెలియజేశారు.

## షణ్ముఖ శర్మ ఆధ్వర్యంలో పార్థీవ కోటిలింగాల తయారీ

**సూర్య సిరిసిల్ల టౌన్ 06**



సిరిసిల్ల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థా నంలో రెండు నెలలుగా కొన సాగుతున్న పార్తివ కోటిలింగాల కార్య కమం నేటితో ముగియనుండగా కోటి లింగాలను ఈరోజు కాశీ క్షేత్రానికి తరలించారు. షణ్ముఖ శర్మ ఆధ్వర్యంలో సిరిసిల్ల శివనగర్ శివాలయంలో రెండు నెలలుగా పార్థీవ కోటిలింగాల తయారీ కార్యక్రమం దిగ్విజయ వంతంగా జరగగా ఈరోజు అట్టి లింగాలను శైవ క్షేత్రమైన కాశి క్షేత్రానికి తరలించారు. ప్రతినిత్యం దేవాలయంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ లింగాలను తయారు చేయగా అట్టి లింగాలను కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు పూజ లు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా చండీ హెూమం నిర్వహించి తొమ్మిది రోజుల తర్వాత కాశీ క్షేత్రంలో నిమజ్జనం చేస్తారని ఆలయ అర్చకులు హనుమంతు పంతులు తెలిపారు.

## నిరుపేదలకు సిఎం సహాయ నిధి ఓక వరం

**సూర్య. ఇల్లంతకుంట..**



నిరుపేదల ఆరోగ్య ఖర్చుల సహాయం సిఎం సహాయ నిధి ఒక గొప్పవరమని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వం పెల్లి సత్యనారాయణ అన్నారు. సోమ వారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం మంజురు చేసిన సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకుని, సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి తప్పకుండా ప్రభుత్వం సహాయ సహక రాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి, మాజీ ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి, భూంపెల్లి రాఘవరెడ్డి,నాయకులు అంతగిరి వినయ్ కుమార్, సంజీవ్, రాజు, రమేష్, తదితరులు వున్నారు.

## జూకంటి జగన్నాథంకు ఘన సన్మానం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మక దాశరధి సాహితీ పుం స్కారం ఈ సంవత్సరం సిరిసిల్ల వాసి అయిన ప్రముఖ కవి జూకంటి జగ న్నాథం పొందిన సందర్భంగా పురపాల క సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి దంపతులు జూగంటి జగ న్నాథంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రముఖ కవి రచయిత శ్రీ జూకంటి జగన్నాథంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అత్యుత్తమ సాహితీ పురస్కారం శ్రీ దాశరధి కృష్ణమాచార్య పురస్కారం లభించడం మనందరికీ ఎంతో గర్వకారణం అని అన్నారు.దాదాపుగా మూడు దశాబ్దాలకు పైగా జూకంటి జగన్నాథం వారి కవిత ప్రస్థానాన్ని కొనసాగిస్తూ శ్రమ దోపిడీ, రాచరికపు వ్యవస్థ,ప్రభుత్వ వైఫల్యాలు ఇలా మొదలగు అంశాలపై కవితలు రచనలను కొనసాగిస్తూ ప్రజలను చైతన్యపరిచి ప్రజలచే మట్టి కవి అని పిలిపించుకొని దాదాపు ఇప్పటివరకు 11 అత్యుత్తమ పురస్కారాల ను పొందిన మహాను భావుడు జూకంటి జగన్నాథం అని అన్నారు.

## లేబర్ జిల్లా నూతన అధికారికి సన్మానం

**సూర్య, ఇల్లంతకుంట**

లేబర్ జిల్లా నూతన అధికారి ఇటీవల బదిలీ పై వచ్చి బాధ్యత చేపట్టిన అధికారి మహమ్మద్ నజీర్ కు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పండుగ శంకర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు,ఇల్లంతకుంట మండలం అధ్యక్షులు కుమ్మరవెల్లి శ్రీనివాస్,కుంభాల రాజు, మచ్చ ప్రభాకర్, మీసాల నరేష్,యాస రాజయ్య, హైమదూషన్,పలు గ్రామాల అధ్యక్షులు, కార్మికులు పాల్గొన్నారు.

## పోయిన ఫోన్‌ను పట్టి ఇచ్చిన పోలీసులు

**సూర్య, రాయికల్**



మండలం లోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సోమపడు మటి రాజిరెడ్డి కి చెందిన రెడ్మి12 గల సెల్ ఫోన్ గత ఏప్రిల్ 9న పోయింది. కాగా రాజిరెడ్డి రాయికల్ పోలీస్ స్టేషన్లో సెల్ ఫోన్ పోయినట్లు ఫిర్యాదు చేయగా,రాయికల్ ఎస్సై టి.అశోక్ స్థానిక సిబ్బంది సహాయంతో సి.ఈ.ఐ.ఆర్ కోడ్ తో,పోయిన సెల్ ఫోన్ ను ట్రాప్ చేసి పట్టుకున్నారు.అనంతరం అట్టి సెల్ ఫోన్ ను బాధిత వ్యక్తికి అందజేశారు.–

## రైతుల శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయం

**- అన్నదాతలకు రుణాలు అందించేందుకే సహకార సంఘాల ఏర్పాటు**

**- కొలనూర్ ప్యాక్స్ ఛైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు**

**సూర్య, కోనరావుపేట**



రైతు శ్రేయస్సే సహకార సంఘాల ప్రధాన ధ్యేయమని కొలనూర్ ప్యాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు అన్నారు.కోనరావుపేట మండలంలోని కొలనూరు గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కా ర్యాలయంలో కొలనూరు గ్రామానికి చెందిన రైతులు తూడి వెంకట్రావు కు రూ.6 లక్షలు,వీరవేణి మల్లేశం కు రూ.5 లక్షల50 వేల కర్షక మిత్ర దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసి సోమవారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....గతంలో ప్యాక్స్ సొసైటీ ద్వారా రైతులకు పంట రుణాలు అందజేశామని, దశాబ్ద కాలం తర్వాత పాలకవర్గ సహకారంతో రైతులకు దీర్ఘకాలిక రుణాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. రైతులు ఇట్టి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, కేడీసీసీ మేనేజర్ విజయ్ పవన్, సీఈఓ రాజేశం, సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవాలి

**సూర్య కోనరావుపేట**



ప్రభుత్వం గీత కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు, గౌడ సంఘం జిల్లా నాయకుడు అబ్బగోని శంకర్ గౌడ్ అన్నారు. కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెందిన జవ్వాజి శేఖర్ గౌడ్ ఇటీవల తాడిచెట్టు పై నుండి జారి కిందపడి తీవ్ర గాయాల పాలవగా గౌడ సంఘం నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గీత కార్మికులుగా వృత్తి పని చేస్తున్న వారికి ప్రభుత్వం టూ వీలర్స్ అందజేయాలన్నారు. ప్రమాద బాధితులకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకుడు తీగల రవీందర్ గౌడ్,ప్యాక్స్ డైరెక్టర్ కాసరపు శ్రీనివాస్ గౌడ్,ముష్ఠం అంజయ్య గౌడ్, ఎదురుగట్ల అంజయ్య గౌడ్, గొట్టిపర్తి రవి గౌడ్,తీగల శ్రీనివాస్ గౌడ్,నందగిరితిరుపతి గౌడ్,గొట్టిపర్తి లక్ష్మీ నారాయణ గౌడ్, పెద్ద రాజేశం గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి దాశరథికి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా రచయి తల సంఘం ఆధ్వర్యం లో శ్రీ మహాకవి దాశరథి కృష్ణమా చార్యులు శత జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎలగొండ రవి ఆధ్వర్యంలో సిరిసిల్ల గాంధీ చౌక్ లో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎలగొండ రవి మాట్లాడుతూ దాశరథిగా పేరు గాంచిన దాశరథి కృష్ణమాచార్య లు తెలంగాణకు చెందిన కవి, రచయిత,నిజాం ప్రభువును ఎదిరిస్తూ రచనలు చేశాడని గుర్తు చేశారు.తెలంగాణ విముక్తి కోసం కృషి చేశాడు.నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణనందించి న కవి దాశరథి పలు సినిమాలకు గేయ రచయిత గా పనిచేశాడు.ప్రతి సంవత్సరం దాశరథి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్య రంగంలో కృషిచేసినవారికి తెలంగాణ ప్రభుత్వం దాశరథి సాహితీ పురస్కారం అందజేస్తోంది.ఈ సంవత్సరం జూకంటి జగన్నాథంకు అవార్డు రావడం చాలా ఆనంద దాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బూర దేవానందం, వెంగళ లక్ష్మణ్,అంకారపు రవి,ముదారి సాయి కుమార్,కామరపు శ్రీనివాస్,గుండేల్లి వంశీ కవులు రచయితలు పాల్గొని దాశరథికి అంజలి ఘటించారు.

# ఓబిసి డిక్లరేషన్ ప్రకటించాలని తహాశిల్దార్ కు వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా పెద్దపల్లి మండల్ తాహాశిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి



రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హొదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు..సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుందని అన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదని విమర్శించారు. కామారెడ్డిలో ప్రకటించిన విధంగా ఓబిసి డిక్లరేషన్ ప్రక్రియ ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోల్సానీ సంపత్ రావు ,కౌన్సిలర్ రాజమహంత కృష్ణ, జీవన్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రమేష్, సోడా బాబు, గాండ్ల రాజేశం, కుక్క వంశీ, పిట్ట వినయ్ గాదాసి సతీష్, ఉమేష్ పలువురు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కోరుట్ల డిపో మేనేజర్

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల డిపో మేజర్ గా సిరిసిల్ల డిపో నుండి బదిలీపై వచ్చిన ఎన్ .మనోహర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఇదివరకు డిపో మేనేజర్ గా ఉన్న ఐ. విజయ మాధురి బదిలీపై కరీంనగర్ ఒకటో డిపో కి బదిలీ అయ్యారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు, సూపర్వైజర్లు ,కండక్టర్లు, డ్రైవర్ లు మెకానిక్ లు పాల్గొని నూతనంగా వచ్చిన డిపో మేనేజర్ కి పూల బొకేతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అలాగే బదిలీపై వెళుతున్న డిపో మేనేజర్ నీ ఘనంగా సన్మానించారు.



## ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**

కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లివినోద్ కుమార్ వేడుకల సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మల్యాల మండల కేంద్రం బాక్స్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు అనంతరం మిఠాయి పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ నూక పల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్ బిఆర్ఎస్ నాయకులు జున్ను సురేందర్ కొంక నర్సయ్య దేవరాజం బెజ్జంకి చిన్న దుర్గయ్య గుడిసె రవి రంజిత్ నరసింహారెడ్డి మల్లేశం పాల్గొన్నారు

## మల్యాల లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో సోమవారం ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష వివిధ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు మార్కండేయ గుడి సమీపంలో గల బెంగళూరు బేకరీలో ఫంగస్ వచ్చినటువంటి కేకులను, బిస్కెట్, తోస్ ,మిల్క్ క్రీమ్ వాటి వస్తువులు సమయం ముగిసిన నిలువ ఉండడంతో ఆ బేకరీ యజమానిపై చర్యలు చేపట్టారు. ఆ బేకరీని వారం రోజుల పాటు మూసివేయాలని షాప్ యజమానికి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష మాట్లాడుతూ కాలం చెల్లిన షాపులలో ఉంచకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.



## ఆర్&ఆర్ కాలనీలోకి భారీగా చేరిన వరద నీరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ పరిధి లోని లద్నాపూర్ భూనిర్వాసితులకు కేటాయించిన నూతన ఆర్ఆర్ సైట్ లో భారీగా వరద నీరు చేరింది. గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో రత్నాపూర్-పన్నూరు శివారులో నిర్మించిన ఈ ఆర్%ం%ఆర్ కాలనీలో భారీగా వరద నీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సెంటినరీ కాలనీ, రాంనగర్ తదితరుల ప్రాంతాల నుండి వరద నీరు కొత్త కుంటలోకి చేరకుండా, ఈ కాలనీ సిమెంట్ రోడ్లపై నిలిచిపోయింది. దీంతో ప్రజలు బయటికి వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాలు లోతుతో వరద నీరు నిలచడంతో కాలనీవాసులు అందులో నిలుచుని నిరసన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇదే తరహాలో వరద నీరు చేరగా, డ్రైనేజీ నిర్మిస్తామని సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చిన పనులు ఆలస్యం జరుగుతూ ఉండడంతో ఈ ఇబ్బందులు తప్పడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే ర్యాలీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**

లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే (జాతీయ పతాక ఆమోదించిన దినోత్సవం) ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలో డిస్టిక్ 320 %+% ట్విన్నింగ్ యాక్టివిటీలో భాగంగా రీజియన్ చైర్మన్ లయన్ వేల్పూరి సంపత్ రావు పిలుపుమేరకు రీజియన్ 4 లో పెద్దపల్లిలో ఉన్న అన్ని క్లబ్బుల లైన్స్ క్లబ్ పెద్దపల్లి, పెద్దపల్లి ఎలైట్, శ్రీ శక్తి, శాతకర్ణి, రంగనాయక, మరియు రంగంపల్లి భీష్మ సభ్యులందరూ జాతీయ జెండాలతో పెద్దపల్లి పట్టణంలోని ఐ టి ఐ గ్రౌండ్ నుండి అయ్యప్ప టెంపుల్ తెలంగాణ తల్లి విగ్రహం వరకు నినాదాలు చేస్తూ జెండాలు ప్రదర్శిస్తూ తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ , విశిష్ట అతిథులు గా 320%+% జిల్లా గవర్నర్ లయన్ ఎన్ వి రావు , వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మోర భద్రేశం , పి డి జి లయన్ డాక్టర్ టీవీ రావు రావు , లయన డా. విజయ పాల్గొన్నారు.



## రెండు మండలలో విధులలో చేరిన నూతన కార్యదర్శులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో సోమవారం నూతన పంచాయితి కార్యదర్శులు విధులలో చేరారు. ఆదివారం పేట- మెండి.వేణుగోపాల్, బేగం పేట - పి.రత్నాకర్, బుధవారం పేట - సిహెచ్.రాకేశ్, చందనా పూర్ -గుండ్రాతి.సునీల్ కుమార్, జల్లారం -నజుమా, కల్వచర్ల - సీహెచ్.శ్రీధర్, లద్నాపూర్- నునువాల.అరుణ్ కుమార్, లోంక కేశారం -వెలుగోజు. మహేందర్, నాగేపల్లి -పి.స్వప్న, నవాబ్ పేట -ఏ.శ్యామ్ ప్రసాద్, పన్నూర్ - బీ.ప్రేమలత రాజపూర్- డీ.కిరణ్, పెద్దంపేట-మెరుగు ఝాన్సీ, రత్నాపూర్- గంగుల. సంతోష్, సుందిల్ల - బి.రమేష్, వెంకట్రావు పల్లి-బానోత్. కృష్ణ, ముస్త్యాలలో-ఆసియా నిసహత్ లు విధులలో చేరారు. కమాన్ పూర్ మండలంలో నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శులు అల్లే రామ్మోహన్ (నాగారం), జంజర్ల అమల (సిద్దిపల్లె), సామల సాయి శ్రీ (పేరపల్లి), అంబటి శంకర్ (జూలపల్లి), బచ్చల ప్రసాద్ (గుండారం), అమీనా బాను (గొల్లపల్లి), కనగంటి రాజ్ కుమార్ (పెంచికల్ పేట్), సూదిరెడ్డి ప్రవళిక (రొంపికుంట) లు విధుల్లో చేరారు. కమాన్ పూర్ లో ఇంకా ఎవ్వరిని భర్తీ చెయ్యలేదు.



## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**సూర్య, సెంటినరీ కాలనీ**

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పెద్దపెల్లి జిల్లా సాంస్కృతిక కళామండలి కళా కారులు పాటల రూపంలో వివరి ంచారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష డి పి ఆర్ ఓ అయ్యుభ్ ఖాన్ ఆదేశాల మేరకు కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం పాటల రూపంలో ప్రజలకు వివరించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం లొ ప్రజలు విష జ్వరాల బారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టూ పక్కల చెత్త చెదారం లేకుండా ఈగలు దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం లొ పాల్గొన్న కళాకారులు కోండ్ర వెంకన్న గౌడ్ దీకొండ శ్రావణ్ బుర్ర శంకర్ గౌడ్ సానగొండ రవీందర్ నారగోని సరిత గౌడ్ కన్నూరి రేణుక మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వన మహొత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### -ఇన్చార్జి ఎంపీడీవో శేషయ్య సూరి

**సూర్య, సెంటినరీ కాలనీ**



వన మహొత్సవంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఇన్చార్జి ఎంపీడీవో శేషయ్య సూరి అన్నారు. వన మహొత్సవంలో భాగంగా కమాన్ పూర్ మండలంలోని పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారికి ఇరువైపుల సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఇంచార్జి ఎంపిడీవో శేషయ్య సూరి, ఏ.పీ.ఓ లావణ్య లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల పక్కన నాటిన మొక్కలను రక్షించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం వనమహొత్సవానికి కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీల్డ్ ఆసీస్టెంట్ మల్యాల కుమార్ తో పాటు కూలీలు పాల్గొన్నారు.

## మాయ మాటలతో మోసగిస్తున్న ప్రభుత్వం..

### - ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు

**సూర్య-పెద్దపల్లి టౌన్03:**



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను ముఖ్యంగా అన్నం పెట్టే అన్నదాతలను రైతాంగాని నిలువునా ముంచుతుందని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార పట్టారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధును రైతు రుణ మాఫీ పేరుతో మాయం చేసిందన్నారు రుణమాఫీ కూడా రేషన్ కార్డులు ఉన్నవారికి ఇవ్వడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల నీతి అర్థమవుతుందన్నారు. రాష్ట్రమంతా రుణమాఫీ పేరుతోపెద్దపెద్ద పాలాభిషేకం పేరుతో హల్చల్ చేసిన పాలక ప్రభుత్వం రేషన్ కార్డు అవసరమే లేదని ఒకపక్క ప్రెస్మీట్లో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన పాలకవర్గం రెండు లక్షల రుణమాఫీ అనే గొప్పలు చెప్పుకున్న మూడుసార్లు అని కొర్రీలు పెట్టడం రైతన్నని దగా చేయడమే అన్నారు.